RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 270 పేజీలు - 04 వెల - 05/- ఎడిటర్ : సి యం శ్రీనివాస్ సోమవారం 3 జూన్ 2024



## ఆంధ్ర ప్రదేశ్ ని తాకిన రుతుపవనాలు

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 2 :
ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకి చల్లని కబురు. నైరుతి రుతుపవనాలు రాయలసీమలోకి ప్రవేశించాయి. సీమలోని కొన్ని ప్రాంతాలకు విస్తరించినట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఇవి విస్తరించేందుకు పరిస్థితులు అనుకూలంగా కూడా ఉన్నట్లు వెల్లడించింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడనున్నాయి.తొలుత జూన్ 4-5 తేదీల్లో రుతుపవనాలు ఏపీని తాకుతాయని భావించగా ముందుగానే రుతుపవనాలు ఆంధ్ర ప్రదేశ్ లోకి ప్రవేశించాయి.

## ఇక నుంచి తెలంగాణదే హైదరాబాద్..!



2లో

# జాతీయ ప్రాంతీయ VS సర్వేలు

## వీటిలో ఏది నిజం..!

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 02:
ఏపీలో ఎగ్జిట్ పోల్ సర్వేలలో ఏది నిజం అవుతుంది ఎవరికి పట్టం కడతారు అన్నది అతి పెద్ద చర్చగా మారుతోంది. జూన్ 1 సాయంత్రం ఆరున్నర నుంచి వెల్లువలా సర్వేలు వచ్చాయి.అయితే ఈ సర్వేలలో చూస్తే జాతీయ స్థాయి సర్వేలు అన్నీ కూడా ఎన్డీయేకు పట్టం కట్టాయి. అలా ఎన్డీయేలో భాగం అయిన ఏపీలో టీడీపీ కూటమికి కూడా భారీ ఆధిక్యతను ఇచ్చాయి.




ఇక జాతీయ సర్వేలు అంచనాలు ఎలా ఉన్నాయంటే బీహార్ లో ఎల్ జేడీ పోటీ చేసిన సీట్ల కంటే ఎక్కువగా వస్తాయని ప్రకటించి నవ్వుల పాలు అయ్యాయి. అంతే కాదు తమిళనాడులో కూడా ఇదే తీరున అంచనాలు కట్టాయి.జాతీయ సర్వేలు బీజేపీ స్లోగన్ అయిన 400 సీట్లు అన్న దానిని పట్టుకుని దానికి దగ్గరగా నంబర్ ఇచ్చేందుకు ఆరాటపడ్డాయని అంటున్నారు. అయితే జాతీయ సర్వేల అంచనా తప్పు తమకు భారీగానే నంబర్ వస్తుందని ఇండియా కూటమి చెబుతోంది.

మరో వైపు చూస్తే జాతీయ సర్వేలు లోక్ సభ ఎన్నికల్లో సక్సెస్ అయినట్లుగా అసెంబ్లీ ఎన్నికల్లో అయిన ట్రాక్ రికార్డు లేదు. పైగా జాతీయ సర్వే సంస్థలు ఆయా రాష్ట్రాల్లో ఏజెన్సీలకు కాంట్రాక్ట్ ఇచ్చి సర్వేలు జరిపిస్తూంటాయి. అలా కాంట్రాక్ట్ తీసుకున్న సంస్థలు ఎన్ని శాంపిల్స్ కలెక్ట్ చేశాయి, ఎంత లోతులకు వెళ్ళి అధ్యయనం చేశాయన్నది కూడా సందేహాస్పదంగా ఉంటుందని అంటున్నారు.

అదే సమయంలో ప్రాంతీయ సర్వేలు మాత్రం చాలా ఎక్కువగా జనంతో టచ్ లో ఉంటూ గ్రౌండ్ లెవెల్ రియాలిటీలను ప్రతిబింబిస్తాయని చెబుతున్నారు. అలా చూస్తే కనుక రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న ప్రాంతీయ సర్వేలు చెప్పిన ఎగ్జిట్ పోల్స్ మీదనే ఎంతో కొంత విశ్వసనీయత ఉంటుందని అంటున్న వారూ ఉన్నారుచాలా సందర్భాల్లో ప్రాంతీయ సర్వేల అంచనాలు నిజం అయ్యాయని గుర్తు చేస్తున్నారు. మరి ఏపీలో చూస్తే జాతీయ సర్వేలు ప్రాంతీయ సర్వేల మధ్య వ్యత్యాసం కనిపిస్తోంది. ఎన్డీయే గెలుపు అని చెబుతూ అన్ని చోట్లా కమల వికాసం అని చెబుతూ జాతీయ సర్వేలు ఇస్తున్న అంచనాలు ఏ మేరకు విజయవంతం అవుతాయన్నది చూడాల్సి ఉంది అంటున్నారు.

ఇక ప్రాంతీయ సర్వేలు విజయవంతం కావడానికి కారణాలు వారు మాట్లాడే భాష ఒక్కటే కావడం, జనాల సెంటిమెంట్ వారి సమస్యలు వారి ఆలోచనలు జాతీయ సర్వేల కంటే ఎక్కువగా పసిగట్టగలవు అని అంటున్నారు. మరి ఈ విషయంలో పైపైన సర్వేలు చేసినా లేక వేరే ఎవరి మీదనో ఆధారపడి అంచనాలు వేసినా కూడా ఇబ్బంది అవుతుందని అంటున్నారు.

ఇదిలా ఉంటే ఏపీలో ఆరా మస్తాన్ సర్వేకు ఆత్మ సాక్షి సర్వేకూ చాలా ప్రాధాన్యత ఉంది అని అంటున్నారు. ఈ రెండూ కూడా 2019 ఎన్నికల్లో వైసీపీ విజయాన్ని అంచనా వేశాయి. ఆరా మస్తాన్ అయితే 124 నుంచి 130 దాకా వైసీపీకి వస్తాయని కూడా చెప్పారు. ఇపుడు కూడా ఈ రెండు సంస్థలు వైసీపీ వైపు మొగ్గు చూపించడంతో టీడీపీ కూటమిలో ఒకింత కలవరంగా ఉంది అని అంటున్నారు.

దీని మీదనే బుద్ధా వెంకన్న వంటి వారు కూటమి అధికారంలోకి రాకపోతే నాలిక తెగ్గోసుకుంటాను అని చెబుతున్నారు. ఈ విధంగా సవాల్ చేయడం వెనక చాలా అంశాలు ఉన్నాయని అంటున్నారు. జాతీయ సర్వేలు టీడీపీకి సంతోషాన్ని నింపుతూంటే ప్రాంతీయ సర్వేలలో ముఖ్యమైనవి వైసీపీ సైడ్ తీసుకోవడమే కొంత గందరగోళంగా ఉంది అని అంటున్నారు.

మరో వైపు చూస్తే సజ్జల రామకృష్ణారెడ్డి అయితే జాతీయ సర్వేలు ఎవరినో సంతోష పెట్టేందుకు ఇచ్చినట్లుగా ఉన్నాయని ప్రాంతీయ సర్వేలే గ్రౌండ్ లెవెల్ లో కొంత విషయాన్ని పట్టుకున్నాయని అంటున్నారు. చూడాలి మరి ఎవరి అంచనా నిజం అవుతుంది అన్నది జూన్ 4న ఫలితాలలో తేలనుంది.

## పోస్టల్ బ్యాలెట్ పై సుప్రీంకోర్టుకు వెళ్తాం.!

ఆంధ్ర ప్రగతి తాడేపల్లి జూన్ 02: పోస్టల్ బ్యాలెట్ విషయంలో ఈసీ నిర్ణయం అనైతికమని, దీనిపై సుప్రీంకోర్టుకు వెళ్తామని వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ఓట్ల లెక్కింపుపై ఈసీ గత ఏడాది స్పష్టమైన గైడ్లెన్స్ ఇచ్చిందని గుర్తు చేశారు.'పోస్టల్ బ్యాలెట్ డిక్లరేషన్లో అటెస్టింగ్ ఆఫీసర్ సంతకం, సీలు కచ్చితంగా ఉండాలి.



సీలు లేకుంటే హోదా వివరాలుండాలని చెప్పారు. పోలింగ్ అయ్యాక అవి అవసరం లేదనడం సరికాదు' అని పేర్కొన్నారు.అలాగే నిన్న విడుదలైన ఎగ్జిట్ పోల్స్ పై కూడా స్పందించారు. ట్రెండ్స్ అన్నీ వైసీపీకి అనుకూలంగా ఉన్నాయని సజ్జల చెప్పారు. ఎగ్జిట్ పోల్స్ ఫలితాల కంటే బెటర్‌గా జూన్ 4న ఫలితాలు ఉంటాయని అన్నారు. సీరియస్‌గా చేసిన సర్వేలు తమకు అనుకూలంగా వచ్చాయని చెప్పారు. టీడీపీకి అనుకూలంగా చెబుతున్న సంస్థలు అంత సీరియస్‌గా సర్వేలు చేసినవి కాదని అన్నారు. సర్వేలు ఎలా చేశారనేది కూడా చూడాలని, ఎన్ని శాంపిల్స్ తీసుకున్నారు చూడాలని సజ్జల తెలిపారు. సీరియస్‌గా చేసిన సర్వేలు తమకు ఎందుకు అనుకూలంగా ఇచ్చారో చెప్పాయని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఇష్యూ లో సుప్రీంకోర్టుకు వెళ్తున్నామని తెలిపారు. గెజిటెడ్ అధికారి సంతకం ఉండాలని దేశ వ్యాప్తంగా నిబంధనలు ఉన్నాయని తెలిపారు.

## 'విద్యాకానుక' రెడీ..

### 12న పంపిణీకి ఏర్పాట్లు.



ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 2:
ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థులకు అందించే విద్యా కానుక కిట్లను అధికారులు సిద్ధం చేశారు. వాటిని మండల స్టాక్ పాయింట్లకు చేరవేశారు. జూన్ 12న స్కూళ్లు తెరిచిన తొలిరోజే వాటిని పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. విద్యాకానుక కిట్లో బ్యాగు, బెల్టు, బూట్లు, సాక్సులు, పాఠ్య, నోటు పుస్తకాలు, వర్క్ బుక్స్, డిక్షనరీ, యూనిఫామ్ క్లాత్ ఉంటాయి. ఈ ఏడాది 38 లక్షల మంది స్టూడెంట్లకు కిట్లను అందించనున్నారు.

## చంద్రబాబు వ్యూహం ఫలించిందా..?

2లో

## ఏపీలో మూడు రోజులపాటు వైన్ షాపుల బంద్

**-జూన్ 3 నుంచి 5 వరకు రాష్ట్రవ్యాప్తంగా మూతపడనున్న మద్యం షాపులు.**

**-ఓట్ల లెక్కింపు సందర్భంగా ప్రభుత్వ నిర్ణయం.**


**-కౌంటింగ్ ప్రక్రియ సాఫీగా సాగేందుకేనని డీజీపీ వెల్లడి.**



ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 02:
ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఓట్ల లెక్కింపు సజావుగా సాగేందుకు, అల్లర్లు చెలరేగకుండా ముందుజాగ్రత్త చర్యగా మూడు రోజుల పాటు వైన్స్ షాపులను బంద్ చేయాలని ఆదేశించింది. జూన్ 4 న కౌంటింగ్ జరగనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో జూన్ 3 నుంచి 5 వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని మద్యం షాపులను మూసివేయాలని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాలు జారీ చేశారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దీంతో పాటు ఓట్ల లెక్కింపు జరిగే కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు డీజీపీ వివరించారు. అదేవిధంగా హెూటళ్లు, లాడ్జిలలో తనిఖీలు చేపట్టి అనుమానితులను అదుపులోకి తీసుకోవాలని జిల్లాల సిబ్బందిని ఆదేశించారు. సోషల్ మీడియాపై ఓ కన్నేసి ఉంచాలని, తప్పుడు సమాచారం వ్యాప్తి కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు.

## వైసీపీకి వణుకు పుట్టిస్తున్న కేకే సర్వే..!

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 02: ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీ గెలుస్తుంది. ఏ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయి.. మరోసారి సీఎంగా జగన్ ప్రమాణ స్వీకారం చేస్తారా..? చంద్రబాబు సీఎం సీటును అదిరోహించబోతున్నారా?ఓటర్లు ఎవరికి మద్దతు ఇచ్చారు..? అనే విషయాలపై ఏపీ ప్రజల్లోనేకాదు.. దేశవ్యాప్తంగా ఉత్కంఠనెలకొంది. గతంకంటే ఎక్కువ స్థానాల్లో మా పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తారని వైసీపీ నేతలు ధీమా వ్యక్తం చేస్తుండగా..కూటమి అధికారంలోకి రావడం పక్కా అంటూ టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు చెబుతున్నారు. అయితే, వీరిలో ఎవరు అధికార పీఠాన్ని దక్కించుకోబోతున్నారు అనే విషయాన్ని ఎగ్జిట్ పోల్స్ తేల్చేశాయి. ప్రముఖ సర్వే సంస్థలన్నీ కూటమి అధికారంలోకి వస్తుందని కుండబద్దలు కొట్టేశాయి. 100 నుంచి 140 స్థానాల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధిస్తారని పలు సర్వేలు స్పష్టం చేశాయి.అయితే కేకే సర్వే సంస్థ వెల్లడించిన ఫలితాలు వైసీపీ నేతలకు దడపుట్టిస్తున్నాయి. అధికార వైసీపీకి ఈ ఎన్నికల్లో ఘోర పరాభవం ఎదురు




కాబోతున్నదని కేకే సర్వే తేల్చిచెప్పింది. వైసీపీకి కనీసం ప్రతిపక్ష హెూదా కూడా దక్కదని కేకే సర్వే తేల్చేసింది. కేకే సర్వే ఫలితాలపై ఏపీ ప్రజల్లో నమ్మకం ఎక్కువ. మిగతాది 2లో...

## ఆ ఫ్యాక్టరీ నుంచి వచ్చే వాసనతో

# అనారోగ్యం పాలౌవుతున్న ప్రజలు..!



- ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్న ప్రజలు.
- 24 గంటలు వాసన,వాసన.
- ఆటోనగర్,వేంకటేశ్వర పురం గ్రామాల ప్రజల భాధలు వర్ణనాతీతం.
- పర్యావరణ శాఖ అధికారులకు వాసన వస్తుందో రాదో.?




ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 02:

నంద్యాలలో పరిశ్రమలు వున్నాయని ఆనందించాలా.?పరిశ్రమల నుంచి వచ్చే వాసనకు బాధ పడాలో అర్థం కాని పరిస్థితి.రాజకీయ నాయకుల కు చెందిన పరిశ్రమ కావడంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవిస్తున్నారు.24 గంటలు ఆ ఫ్యాక్టరీ నుంచి ముక్కు పుటాలు అదిరేవిధంగా వాసన వస్తున్నా ముక్కుకు మాస్క్ లు వేసుకొని తమ బ్రతుకులు ఇంతే అని భాద లను దిగమింగుకుని జీవనం సాగిస్తున్నారు. ఎల్లుగడుస్తున్నాయి,ఆ ప్రాంతాల్లో జీవిస్తున్న ప్రజలు ఊపిరితిత్తుల వ్యాధులకు గురై ఎందరో ప్రాణాలు దక్కించుకోవడానికి ఆ ప్రాంతాలు వదిలేసి దూరంగా కొందరు వెళ్ళిపోయారు.ఆటో నగర్,వేంకటేశ్వర పురం గ్రామాలకు చెందిన ప్రజలు ఎక్కడికి పోలేక వాసనను భరిస్తూ కాలం వెళ్ళబుచ్చుతున్నారు.కొత్తవారు అటువైపు వెళితే అంతే సంగతులు.నంద్యాలలో ఇంత జరుగుతున్నా పర్యావరణ శాఖ అధికారులకు వాసన వారికి రాలేదేమో అన్న అనుమానం వ్యక్తం అవుతుంది.వేసవి కాలంలో భరించరాని వేడి,వేడికి తగ్గట్టు వాసన తో ఊపిరి ఆడకుండా వుంటుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వాసన నివారణకు చర్యలు చేపట్టాలని ప్రజలు అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళినా రాజకీయ నాయకుల కు చెందిన ఫ్యాక్టరీ కావడంతో అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.వివరాల్లోకి వెళితే నంద్యాల పట్టణ శివారులో ఆర్టీఓ కార్యాలయం సమీపంలో రాజకీయ నాయకుల కు సంబంధించి ఒక ఫ్యాక్టరీ వుంది.ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడంతో నంద్యాల ప్రజలు ఆనందించారు.ఫ్యాక్టరీ యాజమాన్యం మానవత్వంతో నంద్యాల ప్రాంత ప్రజలకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు.ఆ ప్రాంతం అంతా పరిశ్రమలు రావడంతో ఉద్యోగ పరంగా,వ్యాపారపరంగా పలువురికి జీవనాధారం అయింది.చుట్టూ ప్రక్కల గ్రామాలు అభివృద్ధి చెందాయి.పట్టణంలో ఉన్న ఆటో నగర్ సైతం అక్కడికి చేరుకుంది.మొదట్లో ఆటో నగర్ కు వాహనాల రిపేర్లు ,సామాన్లు కొనుగోళ్లు అధికంగా జరగడంతో ఎంతో సంతోషంగా మూణ్ణాళ్ల ముచ్చటగా మారింది.ఆ పరిశ్రమలో ఏమి చేస్తున్నారో ఏమో అర్థం కాని పరిస్థితి.24 గంటలు ఆ ఫ్యాక్టరీ నుంచే వచ్చే వాసనతో చుట్టు ప్రక్కల ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.ఫ్యాక్టరీ నుంచి వచ్చే వాసన రోజు,రోజుకు పెరిగి పోతుంది.ఆటో నగర్,వేంకటేశ్వర పురం,బొమ్మల సత్రం తదితర ప్రాంతాలకు సోకింది.భరించలేని వాసన వస్తుండడంతో ప్రజలు పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళినా ప్రయోజనం కనిపించలేదు.రాజకీయ నాయకుల ఫ్యాక్టరీ కావడంతో మనకెందుకులే లేనిపోని సమస్య అనుకొని కొందరు ఉన్న ఇల్లు ను కారుచౌకగా అమ్ముకొని ఇతర ప్రాంతాల కు వెళ్ళిపోయారు.కొందరు ఊపిరితిత్తుల వ్యాధులకు గురై దూరప్రాంతాలకు వెళ్ళిపోయారు.పర్యావరణ శాఖ కార్యాలయం కర్నూల్ లో ఉండడం అధికారులు ఎవరో,ఎవరికి తెలియదు,ఒకవేళ తెలిసిన వస్తాం,చూస్తాం అనే సమాధానం ఇస్తారే తప్ప వాసన రాకుండా చర్యలు మాత్రం చేపట్టరని ప్రజలు ఆరోపిస్తున్నారు.గాలి పెడితే మా పరిస్థితి దారుణంగా వుంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నంద్యాల జిల్లా అయినా మా సమస్యలు పట్టించుకునే నాథుడే కరువయ్యారన్నారు.జిల్లా అయితే కలెక్టర్,జాయింట్ కలెక్టర్,జిల్లా ఎస్పీ,అడిషనల్ ఎస్పీ,ఉన్నతాధికారులు వుంటారు కాబట్టి మా సమస్య పరిష్కారం అవుతుందని ఆశించిన ప్రజలకు జిల్లా అయ్యి రెండేళ్లు కావస్తున్నా సమస్య పై దృష్టి పెట్టకపోవడం మా సమస్యను కె.ఎస్.కె.న్యూస్ కు మా బాధలు చెప్పుకున్నామని కొందరు భాదితులు పేర్కొన్నారు.ఫ్యాక్టరీ యజమానులను,అధికారులను ప్రశ్నించే శక్తి లేదు వాసన రాకుండా చర్యలు చేపట్టాలని రెండు చేతులు ఎత్తి జోడించి ప్రాధేయపడుతున్నారు.ఫ్యాక్టరీ యాజమాన్యం కనికరించి వాసన రాకుండా చర్యలు చేపడతారని ఆశిద్దాం.

## ఇక నుంచి తెలంగాణదే హైదరాబాద్..!

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 02:



తెలంగాణ ప్రజలు స్వరాష్ట్రం కోసం ఎన్నో పోరాటాలు చేశారు. ఎంత మంది ప్రాణాలు అర్పించారు. చివరికి తెలంగాణ ఆవశ్యకతను గుర్తించిన కాంగ్రెస్.. ఏపీలో కాంగ్రెస్ నాశనమైపోతుందని తెలిసినా తెలంగాణ ప్రకటించింది. అయితే హైదరాబాద్ ను పదేళ్ల పాటు రెండు రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా చేసింది. పదేళ్లు నిన్నటితో ముగిశాయి.

ఇక నుంచి తెలంగాణ రాజధానిగా హైదరాబాద్ మనదే కానుంది. దీంతో ఎలాంటి విభజన సమస్యలు లేని హైదరాబాద్?లోని భవనాలన్నీ కూడా రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోనుంది. పదేళ్లు ఉమ్మడి రాజధాని ప్రకటించినా ఏపీ ప్రభుత్వం మాత్రం 2016-17లోనే అక్కడికి షిఫ్ట్ అయింది. అయినప్పటికీ హైదరాబాద్ జూన్ 1, 2024 వరకు ఉమ్మడి రాజధానిగా కొనసాగింది.హైదరాబాద్‌లో ఏపీ ప్రభుత్వానికి చెందిన ఆయా శాఖల పరిధిలో ఉన్న భవనాలన్నీ తెలంగాణకు చెందనున్నాయి. కాగా, హైదరాబాద్?లోని కొన్ని భవనాలను ఇంకొంతకాలం కంటిన్యూ చేయాలని ఏపీ ప్రభుత్వం కోరినట్లు తెలిసింది. అయితే దీనిపై తెలంగాణ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. విభజన చట్టంలో చాలా అంశాలు పెండింగ్?లో ఉన్నందున పునర్విజన చట్టాన్ని సవరించి, ఇంకొంత కాలం టైమ్ ఇవ్వాలని ఏపీ కోరినట్లు సమాచారం.

చరిత్ర చూసుకున్నట్లైతే ఒక్కప్పుడు తెలంగాణ హైదరాబాద్ రాష్ట్రంగా ఉండేది. హైదరాబాద్ రాష్ట్రం 1948 సెప్టెంబర్ 17 భారత్ లో విలీనం అయింది. ఆ తర్వాత హైదరాబాద్ రాష్ట్రంగా ఉంది. 1956లో మద్రాస్ నుంచి విడిపోయిన ఏపీని తెలంగాణకు కలిపి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు చేశారు. ఈ కలయికను అప్పటి నుంచి తెలంగాణ ప్రజలు వ్యతిరేకిస్తూ వస్తున్నారు. చివరకు తిరిగి స్వరాష్ట్రం సాధించుకున్నారు.

## చంద్రబాబు వ్యూహం ఫలించిందా..?

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 02:
గత ఐదు సంవత్సరాలుగా చంద్రబాబు ఎన్ని రకాల ఇబ్బందులు పడ్డారో తెలియంది కాదు. 2019 ఎన్నికల్లో అధికారానికి దూరమైంది మొదలు.. ఆయనకు అడుగడుగున అవమానాలు, ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతూనే ఉన్నాయి.ఓటమితో నైరాశ్యంలోకి పార్టీ శ్రేణులు కూరుకుపోయాయి. మరోవైపు అధికార పార్టీ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజల్లోకి బలంగా వెళ్ళింది. ఉప ఎన్నికలు అయినా, స్థానిక సంస్థల ఎన్నికలైనా.. ఏ ఎన్నికలైనా వైసీపీ దే విజయం అన్నట్టు పరిస్థితి మారిపోయింది. మరోవైపు కేసులు, దాడులు.. ఇలా ఒకటేమిటి వైసిపి సర్కార్ ఉక్కు పాదం మోపింది. టిడిపి శ్రేణులు బయటకు రావడానికి భయపడిపోయారు. కానీ ఏడుపదుల వయసులో చంద్రబాబు సర్వశక్తులు వడ్డారు. బయటకు వచ్చి పోరాటం చేశారు. అటు పవన్ ఆయనకు అండగా నిలిచారు.. పవన్ బాధ్యత తీసుకోవడంతో బిజెపి జత కట్టింది. ఎన్నికల్లో విజయానికి టిడిపి కూటమి చేరువయ్యింది. కానీ ఈ ఐదేళ్లలో చంద్రబాబు జాగ్రత్తగా ప్రతి అడుగు వేశారు. సక్సెస్ ముంగిట నిలిచారు.



ఏపీలో మెజారిటీ సర్వేలు టిడిపి కూటమిదే అధికారం అని తేల్చేశాయి. కొన్ని ఎగ్జిట్ పోల్స్ అయితే ఏకపక్ష విజయం సాధించనుందని తేల్చి చెప్పాయి. అదే జరిగితే చంద్రబాబు సక్సెస్ అని ఏకాభిప్రాయంతో చెప్పవచ్చు. పార్టీ మనుషులకు ఇష్టం లేకపోయినా, కుటుంబ సభ్యులకు ఇష్టం లేకున్నా పవన్ కళ్యాణ్ కు చంద్రబాబు ఎనలేని ప్రాధాన్యం ఇచ్చారు. చంద్రబాబు కోసం పవన్ ఎన్నో మెట్లు దిగిరాగా.. అదే స్థాయిలో చంద్రబాబు సైతం పవన్ కోసం చాలా రకాలుగా తగ్గాల్సి వచ్చింది. కుమారుడు లోకేష్, బావమరిది బాలకృష్ణను పక్కనపెట్టి మరి పవన్ కు ప్రాధాన్యత ఇవ్వాల్సి వచ్చింది. తనకు చంద్రబాబు ఇచ్చిన ప్రయారిటీని పవన్ సైతం గౌరవించారు. కూటమి కట్టడంలో, సీట్ల సర్దుబాటులో ఎక్కడా ఇబ్బందులు రాకుండా చూడడంలో పవన్ పాత్ర కీలకం. అలా పవన్ ను మలుచుకున్నారు చంద్రబాబు.బిజెపితో పొత్తు అవసరమా అని సగటు టిడిపి అభిమాని చంద్రబాబును ప్రశ్నించినంత పని చేశారు. అనుకూల మీడియా సైతం చంద్రబాబును తప్పు పట్టింది. ఒక్క పర్సంటేజ్ ఓటు లేని బిజెపికి అన్ని సీట్లు అవసరమా అని ప్రశ్నించిన వారు ఉన్నారు. కానీ బిజెపి అవసరం ఎలా ఉంటుందో చంద్రబాబుకు తెలుసు. తన నుంచి చేజారి పోతే ఎలా నష్టపోతామో తెలుసు. అందుకే బిజెపిని దగ్గర చేసుకునేందుకు ఆయన చేయని ప్రయత్నం లేదు. 2019 ఎన్నికల్లో ఓడిపోయిన మరుక్షణం నుంచి బిజెపి కోసం చంద్రబాబు ఎంత పరితపించారో తెలియంది కాదు. పిలిచినా పిలవకపోయినా.. కోరినా కోరకపోయినా కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి మద్దతు తెలుపుతూ వచ్చారు. అధికారానికి దూరమైన మరుక్షణం తన వద్ద ఉన్న నలుగురు రాజ్యసభ సభ్యులను బిజెపిలోకి పంపించారు. అప్పటి నుంచే తనదైన వ్యూహం రూపొందించుకున్నారు. అసలు టిడిపితో కలిసి ఉదేశ్యం లేదని బిజెపి నేతలు అసహ్యించుకున్నా.. చంద్రబాబు భగీరథ ప్రయత్నం చేస్తూ వచ్చారు. ఒకవైపు పవన్ కళ్యాణ్ ను, మరోవైపు సమీప బంధువు పురందేశ్వరిని ప్రయోగించిపొత్తు పెట్టుకున్నారు.మూడు పార్టీల మధ్య ఓట్ల బదలాయింపు జరిగేలా ప్రత్యేక వ్యూహాన్ని రూపొందించుకున్నారు. ఈ ఓట్ల బదలాయింపు సక్రమంగా జరగడం వల్లే కూటమి భారీ మెజారిటీతో అధికారంలోకి రాబోతుందని.. ఎగ్జిట్ పోల్స్ అంచనాలు కట్టడం విశేషం. అయితే ఈ విషయంలో చంద్రబాబు పోషించిన పాత్రను ఎక్కువమంది గుర్తు చేసుకుంటున్నారు.

## వైసీపీకి వణుకు పుట్టిస్తున్న కేకే సర్వే..!

(మొదటి పేజి తరువాయి)

ఎందుకంటే.. 2019 ఎన్నికల్లో వైసీపీ 150 నియోజవర్గాల్లో విజయం సాధిస్తుందని కేకే సర్వే సంస్థ చెప్పింది. ఆ సమయంలో వైసీపీ నేతలు సైతం అంత రావంటూ ఎగతాళి చేశారు. కానీ, కేకే సర్వే సంస్థ చెప్పినట్లుగానే ఫలితాలు పక్కాగా దిగిపోయాయి.కేకే సర్వే వెల్లడించిన ఫలితాల ప్రకారం.. రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోకవర్గాల్లో 161 నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించనున్నారు. వీరిలో టీడీపీ పోటీ చేసిన 144 స్థానాలకు గానూ 133 స్థానాలలో, జనసేన 21 స్థానాలకు 21లోనూ , బీజేపీ పోటీ చేఃసిన 10 స్థానాలకు ఏడు స్థానాల్లో విజయకేతనం ఎగురవేయనుంది. ఇక అధికార వైసీపీ అభ్యర్థులు కేవలం 14 నియోజకవర్గాల్లో మాత్రమే విజయం సాధిస్తారని కేకే సర్వే పేర్కొంది. దీనికి తోడు శ్రీకాకుళం, విజయనగరం, పశ్చిమ గోదారి, కృష్ణా, గుంటూరు, అనంతపురం జిల్లాల్లో కూటమి క్లీన్ స్వీప్ చేయబోతుందని కేకే సర్వే వెల్లడించింది. లోక్‌సభ స్థానాల విషయానికి వస్తే రాష్ట్రంలోని పాతిక లోక్ సభ స్థానాలనూ తెలుగుదేశం కూటమే గెలుచుకోనుందని కేకే సర్వే పేర్కొంది. వైసీపీ , టీడీపీ కూటమికి కులాల వారిగా పోలైన ఓట్ల వివరాలు కేకే సర్వే ప్రకారం ఇలా ఉన్నాయి.. ఎస్సీ (వైసీపీకి 80శాతం, కూటమికి 20శాతం), ఎస్టీ (వైసీపీకి 70శాతం, కూటమికి 30శాతం), ముస్లిం (వైసీపీకి 70శాతం, కూటమికి 30శాతం), క్రైస్తవులు (వైసీపీకి 80శాతం, కూటమికి 20శాతం), కాపు (వైసీపీకి 10శాతం, కూటమికి 90శాతం), కమ్మ (వైసీపీకి 10శాతం, కూటమికి 90శాతం), క్షత్రియ (వైసీపీకి 10శాతం, కూటమికి 90శాతం), బీసీ (వైసీపీకి 40శాతం, కూటమికి 60శాతం), రెడ్డి (వైసీపీకి 30శాతం, కూటమికి 70శాతం), వైశ్య (వైసీపీ 20శాతం, కూటమి 80శాతం), బ్రాహ్మణ (వైసీపీకి 10శాతం, కూటమికి 90శాతం) ఓట్లు పోలయ్యాయి.

కేకే సర్వే ప్రకారం రాష్ట్రంలోని 13 ఉమ్మడి ల్లాల వారిగా తెలుగుదేశం కూటమి గెలిచే స్థానాల స్థానాల వివరాలు ఇలా ఉన్నాయి... శ్రీకాకుళం జిల్లాలో తెలుగుదేశం కూటమి క్లీన్ స్వీప్ చేస్తుంది. ఆ జిల్లాలోని 10 అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ తెలుగుదేశం అభ్యర్థులే విజయం సాధిస్తారు. ఇఖ విజయనగరం జిల్లా విషయానికి వస్తే ఈ జిల్లాలో తొమ్మిది నియజకవర్గాల్లో కూటమి అభ్యర్థులే విజయం సాధిస్తారు.

విశాఖపట్టణం జిల్లాలో 15 నియోజకవర్గాలు ఉండగా 14 నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులు, ఒక నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థి విజయం సాధించబోతున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో 19 నియోజకవర్గాలు ఉన్నాయి. ఇందులో కూటమి అభ్యర్థులు 18 నియోజకవర్గాల్లో, వైసీపీ ఒక్క నియోజకవర్గంలో విజయం సాధించనుంది. పశ్చిమగోదావరి జిల్లాలో 15 నియోజకవర్గాలు ఉండగా ఆ 15 నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులే విజయం సాధిస్తారు.

అంటే పశ్చిమ గోదావరి జిల్లాలో తెలుగుదేశం కూటమి క్లీన్ స్వీప్ చేస్తుంది. అలాగే కృష్ణా జిల్లాలో కూడా వైసీపీ ఒక్క స్థానంలో కూడా విజయం సాధించే అవకాశం లేదు. కృష్ణా జిల్లాలో 16 నియోజకవర్గాలు ఉన్నాయి. ఈ 16 నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధిస్తారు.

గుంటూరులో కూడా అదే పరిస్థితి. గుంటూరు జిల్లాలో 17 నియోజకవర్గాలు ఉన్నాయి. మొత్తం 17నియోజక వర్గాల్లోనూ కూటమి అభ్యర్థులదే విజయం అని కేకే సర్వే పేర్కొంది. ప్రకాశం జిల్లాలో 12 నియోజకవర్గాలు ఉండగా వాటిలో 11 నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులు, ఒక నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థి విజయం సాధిస్తారు.

ఇక నెల్లూరు జిల్లాలో 10 నియోజకవర్గాలు ఉన్నాయి. వీటిలో ఎనిమిది నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులు, రెండు నియోజకవర్గాల్లో వైసీపీ అభ్యర్థులు విజయం సాధిస్తారు. చిత్తూరు జిల్లాలో 14 నియోజకవర్గాలు ఉన్నాయి. వాటిలో 11 నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులు, మూడు నియోజకవర్గాల్లో వైసీపీ అభ్యర్థులు విజయం సాధిస్తారు.

అనంతపురం జిల్లాలో 14 నియోకవర్గాలు ఉన్నాయి. ఈ జిల్లాలో కూడా తెలుగుదేశం కూటమి క్లీన్ స్వీప్ చేయనుంది. మొత్తం 14 నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించనున్నారు. కడప జిల్లాలో 10 నియోజకవర్గాలు ఉన్నాయి.

ఏడు నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులు, మూడు నియోజకవర్గాల్లో వైసీపీ అభ్యర్థులు విజయం సాధిస్తారు. కర్నూల్ జిల్లాలో 14 నియోజకవర్గాలు ఉన్నాయి. 11 నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులు, మూడు నియోజకవర్గాల్లో వైసీపీ అభ్యర్థులు విజయం సాధిస్తారు.

# బలిజ, కాపు సేవా సమితి తరపున అట్టహాసంగా జరిగిన ప్రతిభ పురస్కార అవార్డుల కార్యక్రమం

బలిజల అభ్యున్నతికి బలిజ, కాపు సేవా సమితి సహకారం అందజేస్తుంది.

-కాపు సేవాసమితి వ్యవస్థాపకులు దండే దస్తగిరి.




ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 02:
బలిజ, కాపు సేవా సమితి తరపున పదోతరగతి, ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో అత్యున్నత మార్కులు పొందిన విద్యార్థిని, విద్యార్థులకు బలిజ కాపు సేవా సమితి తరపున 70 మంది విద్యార్థినీ విద్యార్థులకు ప్రతిభా పురస్కార అవార్డులు అందజేసినట్లు సేవాసమితి వ్యవస్థాపకులు దండే దస్తగిరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు సంవత్సరముల నుంచి పలు సేవా కార్యక్రమాలు బలిజలకు ఉపయోగపడేలాగా చేస్తున్నామని ఇందులో భాగంగా ఈ సంవత్సరము కూడా విద్యలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు, నగదు అందజేసినట్లు తెలిపారు. అధ్యక్షులు కొప్పుల సుబ్బారెడ్డి మాట్లాడుతూ జంబులన్న ట్రస్టు ద్వారా వర్ధమశెట్టి రాజారామ్ దంపతుల సహకారంతో మరియు వేదుర్ల రామచంద్రరావు, పడకండ్ల సుబ్రహ్మణ్యం, రావుస్ సుంకన్న, మాజీ కౌన్సిలర్ కూరాకు రవి ఆర్థిక సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు వర్ధమశెట్టి రాజారాం, ప్రముఖ న్యాయవాది వేదుర్ల రామచంద్రరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము విద్యార్థుల చదువులను ప్రోత్సహించే విధంగా నిర్వహిస్తున్న ప్రతిభ పురస్కారాల కార్యక్రమం కు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు దండే దస్తగిరికి అందజేస్తామని తెలిపారు. మాజీ కౌన్సిలర్ పడకండ్ల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి సమాజ అభ్యున్నతికి దోహదపడాలని విద్యార్థులకు తెలియజేశారు. ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొచ్చే విధంగా విద్యార్థులు చదువుకోవాలని సేవాసమితి ప్రధాన కార్యదర్శి దండే వెంకట నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొప్పుల ప్రసాద్ట్, టీచర్ శ్రీనివాసులు, రాజశేఖర్ ఆదినారాయణ, బుజ్జి, విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ఘనంగా సన్మానం

-పాములపాడు ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థి పసుపుల. వరుణ్ కు నంద్యాలలో ఘనంగా సన్మానం




ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 2: నంద్యాల పట్టణంలో వాయిస్ సేవా సంస్థ మరియు సంఘమిత్ర సేవా సంస్థల ఆధ్వర్యంలో ఈ 2023- 2024 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతిలో మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన పాములపాడు ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థి పసుపుల.వరుణ్(583/600), మిగతా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెమెంటో, సర్టిఫికెట్స్ ప్రధానం చేసి, శాలువాలు కప్పి, మెడలో మెడల్స్ వేసి ఘనంగా సత్కరించడం జరిగింది. నంద్యాల జిల్లాలో 10వ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన 29 మండలాలలోని ఆఫర్లను, మండలానికి ఒకరు చొప్పున 29 మంది విద్యార్థులను ఎంపిక చేసి వాయిస్ సంస్థ తరపున రిటైర్డ్ ప్రిన్సిపల్ మురళీకృష్ణ, మరియు నంద్యాల సివిల్ ఇంజనీర్, ఇతర నగర ప్రముఖుల సమక్షంలో వీరి చేతుల మీదుగానే విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేక నగదు బహుమతి ఇచ్చి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు ఇంకా బాగా చదివి పై చదువులలో కూడా మంచి మార్కులు సాధించి మీ కళాశాలలకు, మీ గ్రామానికి, మీ మండలానికి, మీ జిల్లాకి, మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొని రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాలల హెచ్ఎం లకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవ సంస్థల ప్రతినిధులు, తల్లిదండ్రులు పాములపాడు మండలంలోని, కృష్ణరావుపేట గ్రామ పి.రవీంద్రనాథ్ నాయుడు, ఎన్. నోము లక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

# పెరగనున్న టోల్ ఛార్జీలు

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 2:




వాహనదారులకు బ్యాడ్ న్యూస్.. నేటి అర్ధరాత్రి నుంచి టోల్ చార్జీలను పెంచుతున్నట్లు జాతీయ రహదారుల ప్రాధికారిక సంస్థ (ఎన్ హెచ్ఐఏ) ప్రకటించింది. దేశవ్యాప్తంగా టోల్ ఛార్జీలను సగటున 5 శాతం పెంచుతున్నట్లు తెలిపింది. ఛార్జీల పెంపు నిర్ణయం కొద్ది రోజుల క్రితమే తీసుకున్నప్పటికీ ఎన్నికల కారణంగా వాయిదా వేసినట్లు తెలిపింది. సార్వత్రిక ఎన్నికలు ముగియడంతో ఆదివారం అర్ధరాత్రి నుంచి టోల్ ఛార్జీల పెంపును అమలు చేయనున్నట్లు పేర్కొంది. ఏప్రిల్ 1 నుంచే టోల్ ఛార్జీలు పెంచాలని ఎన్ హెచ్ఐఏ నిర్ణయించింది. అయితే, ఈ నిర్ణయాన్ని కేంద్ర జాతీయ రహదారులు, రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లింది. ఎన్నికల నేపథ్యంలో ఛార్జీల పెంపు నిర్ణయాన్ని వాయిదా వేయాలంటూ ఎన్ హెచ్ఐఏను ఎన్నికల సంఘం ఆదేశించింది.

# ప్రజాశాంతికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

-ఏఎస్పి ప్రవీణ్ కుమార్,
డి.ఎస్.పి శ్రీనివాసరావు.

ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు జూన్ 02:
ఓట్ల లెక్కింపు నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకు ఆత్మకూరు పట్టణంలో పోలీసులు మాక్ డ్రిల్ నిర్వహించారు. అవాంఛనీయ ఘటనలు, అల్లరి మూకలను అదుపు చేయడం, ఘర్షణల వంటి వాటిని ఏవిధంగా ఎదుర్కోవాలి అనే అంశాలపై పోలీసులు మాక్ డ్రిల్ నిర్వహించారు. ఆత్మకూరు మండలంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జూన్ 4వ తేది ఓట్ల లెక్కింపు నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఎక్కడైనా శాంతి భద్రతల సమస్య ఉత్పన్నం అయినప్పుడు అల్లరి మూకను ఏ విధంగా అదుపు చేస్తూ చెదరగొట్టాలో తెలియజేస్తూ



ఆత్మకూరు మండలంలోని గౌడ్ సెంటర్ వద్ద జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ఆదేశాల మేరకు ఏఎస్పి ప్రవీణ్ కుమార్ డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసులు మాబ్ ఆపరేషన్-మాక్ డ్రిల్ ను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పి ప్రవీణ్ కుమార్ డి.ఎస్.పి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు అనంతరం ఏవైనా అవాంఛనీయ సంఘటనలు, హింసాత్మక చర్యలు చోటు చేసుకున్న ఎటువంటి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందనే దాని మీద కళ్ళకి కట్టినట్టు మాక్ డ్రిల్ ద్వారా చూపించడం జరిగిందన్నారు. అల్లరి చేసే అల్లరి మూకలను ఏవిధంగా సంఘటనా స్థలం నుంచి తరిమికొట్టాలో, విధ్వంసానికి ప్రయత్నించే వారిని అణచివేసి, పరిస్థితులను ఏ విధంగా అదుపులోకి తీసుకొచ్చేందుకు ఎలా నడుచుకోవాలో, గాయపడిన వారికి చికిత్స అందించడం, సామాన్య ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడడం వంటి సన్నివేశాలు కళ్ళకు కట్టినట్టు ప్రదర్శించామన్నారు. ఎవరైనా అల్లర్లు సృష్టించి, శాంతి భద్రతలకు విఘాతం కలుగజేస్తే కఠిన చర్యలుతీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు టౌన్ సిఐ లక్ష్మీనారాయణ, రూరల్ సీఐ నాగభూషణం, ఆత్మకూరు ఎస్సైనారాయణరెడ్డి, పాములపాడు ఎస్సై అశోక్, వెలుగోడు ఎస్సై భూపాలుడు, కొత్తపల్లి ఎస్ఐ హరిప్రసాద్ సాయుధ బలగాలు స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో అవాంతరాలకు తావు ఉండకూడదు

-పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు విషయంలో ఈసీఐ ఆదేశాలను పాటించండి.
-ఫలితాల ప్రకటనకు సంబంధించిన ఫారం-21సి/21ఇ లు మరుసటిరోజు ఈసీఐ కి చేరాలి.
-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా.



ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 2: ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో ఎటు వంటి అవాంతరాలకు తావు లేకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అవాంతరాలు కలిగించేందుకు ప్రయత్నించే వారిని నిర్ధాక్షణ్యంగా బయటకు పంపడమే కాకుండా చట్టపరంగా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ఆదేశించారు. ఆదివారం రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి ఈ నెల 4 వ తేదీన నిర్వహించనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమ ఏర్పాట్లను జిల్లాల వారీగా సమీక్షించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో తీవ్రమైన పోటీ నెలకొన్న దృష్ట్యా ఓట్ల లెక్కింపు జరిగే 4 వ తేదీతో పాటు దానికి ముందు, తదుపరి రోజుల్లో భావోద్వేగాలు అదుపు తప్పే అవకాశం ఉందన్నారు. ఇటు వంటి భావోద్వేగాలతో ఉద్రిక్త పరిస్థితులు ఉత్పన్నం కాకుండా, వాటి ప్రభావం ఓట్ల లెక్కింపు కార్యక్రమాలపై ఉండకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో ఏమాత్రం రాజీ పడకుండా కఠినంగా వ్యవహరించాలని సూచించారు.
ఈవీఎం ల కౌంటింగ్ పూర్తి అయిన వెంటనే అదే రోజు ప్రతి ఈవీఎం కు సీల్ వేసి భద్రపర్చాలని, మరుసటి రోజు చేద్దాంలే అనుకుంటూ ఆ పనిని వాయిదాను వేయవద్దన్నారు. ఫలితాల ప్రకటనకు సంబందించిన ఫారం-21సి/21ఇ లు ఓట్ల లెక్కింపు దినానికి మరుసటి రోజే ఈసీఐ కి చేరేలా చేపట్టాల్సిన చర్యలపై మార్గదర్శకాలను జారీ చేయడం జరిగిందని, అందుకు అనుగుణంగా తగు చర్యలు చేపట్టాలన్నారు. ఇండెక్సు కార్డులో ఎటు వంటి తప్పులకు ఆస్కారం లేకుండా ఎంతో జాగ్రత్తగా ఆ కార్డును పూరించాలని, ఆయా కార్డులు అన్నీ ఈ నెల 8 వ తేదీలోపు తమ కార్యాలయానికి అందజేయాలన్నారు. ప్రతి కౌంటింగ్ టేబుల్ వద్ద ఒక ఏజంట్ ను నియమించుకునే అవకాశాన్ని కల్పించాలని, అయితే ఆర్వో టేబుల్ వద్ద అభ్యర్థి లేనప్పుడు మాత్రమే ఒక ఏజంట్ కు అవకాశం కల్పించాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలోకి వచ్చే ఏజంట్ చేతిలో ఫారం-17సి, పెన్ను లేక పెన్సిల్ మరియు ప్లైయిన్ పేపర్ మాత్రమే ఉండేలా చూడాలని, అంతకు మించి ఏమి ఉన్నా అనుమతించవద్దన్నారు. అథారిటీ లెటర్లు కలిగిన పాత్రికేయులు అందరినీ మీడియా కేంద్రంలోకి అనుమతించాలని, వారు సెల్ పోన్ కలిగిఉన్నప్పటికీ ఏమాత్రము అభ్యంతరం తెలపద్దని, అయితే కౌంటింగ్ సెంటర్లోకి మాత్రం సెల్ పోన్ తో వారిని అనుమతించడానికి వీల్లేదని స్పష్టం చేశారు.
ఓట్ల లెక్కింపు కేంద్రాలు అన్నీ ఫైర్ సేఫ్టీ ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని, అందుకు తగ్గట్టుగా అగ్నిమాపక శాఖ నుండి ధృవీకరణ పత్రాన్ని తప్పని సరిగా పొందాలని సూచించారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో ప్రవేశం మరియు నిష్క్రమణ ప్రణాళిక ను పటిష్టంగా ఏర్పాటు చేసుకోవాలని, ఈ ప్రణాళికకు జిల్లా స్థాయి కమిటీ ఆమోదం తప్పనిసరిగా ఉండాలన్నారు. అదే విధంగా ప్రవేశం మరియు నిష్క్రమణ ద్వారాలను తెలిపే సైన్ బోర్డులను అన్ని చోట్లా ఏర్పాటు చేయాలని సూచించారు. మొత్తం మీద ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించే విధంగా ప్రణాళిక బద్దంగా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారులను ఆయన ఆదేశించారు.
అదనపు సీఈవో లు పి. కోటేశ్వరరావు, సీఈవో ఎమ్.ఎన్. హరెంధిర ప్రసాద్ , జాయింట్ సీఈవో ఎస్.వెంకటేశ్వరరావు తో పాటు అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు వారి జిల్లాల నుండి ఈ వీడియో కాన్ఫరెన్సు లో పాల్గొన్నారు.




# స్వాతంత్ర్య సమరయోధుల సేవలు చిరస్మరణీయం

ఆంధ్ర ప్రగతి డోన్ జూన్ 02:
జూన్ 02 న స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ దుగ్గిరాల గోపాలకృష్ణయ్య జయంతి సందర్భంగా డోన్ పట్టణం లో సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి ఆద్వర్యం లో స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ దుగ్గిరాల గోపాలకృష్ణయ్య జయంతిని పురస్కరించుకొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించి వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూ.. మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు. స్వాతంత్ర్య సమర యోధుల్లో ప్రముఖుడైన దుగ్గిరాల గోపాలకృష్ణయ్య జూన్ 2, 1889 జన్మించారు. ఈయన గొప్పసాహసికుడు, కవి, గాయకుడు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఆంధ్ర దేశం అంతా తిరిగి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రచారం చేశాడు. నిషేధాన్ని ఉల్లంఘించి బరంపురంలో ఉపన్యాసం చేసినందుకు ఒక సంవత్సరం పాటు జైలు శిక్ష అనుభవించాడు. తెలుగు నాట జానపద కళా రూపాల పునరుద్ధరణకు, గ్రంథాలయాల వ్యాప్తికి గోపాలకృష్ణయ్య కృషి చేశాడు. 'సాధన' అనే పత్రిక నడిపాడు. ఆయన ప్రచారం చేసిన జానపద కళారీతులు- తోలుబొమ్మలాట, జముకుల కథ, బుర్రకథ, వీధి నాటకాలు, సాము గరిడీలు, గొల్ల కలాపం, బుట్టబొమ్మలు, కీలుగుర్రాలు, వాలకాలు, గోసంగి, గురవయ్యలు, సరదా కథ, కిన్నెర కథ, కొమ్ము బూర, జోడు మద్దెల, పల్లె సుద్దులు, తూర్పు భాగోతం, చుట్టు కాముడు, పిచ్చికుంట్లవాళ్ళ కథ, సాధనా శూరులు, పలనాటి వీరవిద్యావంతులు మొదలగునవి. గుంటూరులోని సభలో "ఆంధ్ర రత్న" అన్న బిరుదుతో ఆయనను సత్కరించారు. జూన్ 10, 1928 లో 40వ ఏటనే గోపాలకృష్ణయ్య మరణించాడు. ఇలాంటి స్వాతంత్ర్యసమరయోధుల అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.

# మహానందిలో శ్రీశైలం అసెంబ్లీ ఎలక్షన్ అబ్జర్వర్ పూజలు

ఆంధ్ర ప్రగతి మహానంది, జూన్ 02: మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వారిని శ్రీశైలం అసెంబ్లీ ఎలక్షన్ అబ్సర్వర్ భగవత్ కిషోర్ మీశ్రా దంపతులు ఆదివారం పూజలు నిర్వహించారు. స్వామి అమ్మవార్లకు అభిషేకం కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ అధికారులు శేష వస్త్రంతో సత్కరించగా, వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు. వారి వెంట మహానంది డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# కమనీయం ఆహ్లాదకరం లింగమయ్య స్వామి దేవస్థానం



### -భక్తులను ఆకట్టుకుంటున్న సౌకర్యాలు.

ఆంధ్ర ప్రగతి రుద్రవరం జూన్ 2:
పూర్వకాలం రాజులు పెద్దలు దేవాలయాలను మానసిక ప్రశాంతతకు ప్రజల్లో భక్తి భావం పెంపొందించడానికి అన్ని సౌకర్యాలతో దేవాలయాలను నిర్మించారు. కొన్ని దేవాలయాలు కాలక్రమమైన శిథిలావస్థకు చేరి కనుమరుగవుతున్నాయి. దేవాలయాల మనుగడను ప్రజల్లో ఉన్న భక్తి భావాలను పెంపొందించడానికి కొందరు పెద్దలు మరుగున పడిపోతున్న దేవాలయాలను అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేసి భక్తులకు ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నారు. రుద్రవరం మండలంలోని తిప్పారెడ్డి పల్లి గ్రామ సమీపంలో వెలసిన లింగమయ్య స్వామి దేవస్థానమును కమిటీ సభ్యులు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. మండల కేంద్రం రుద్రవరం కు తిప్పారెడ్డి పల్లి గ్రామ సమీపాన 6 కిలోమీటర్ల దూరంలో లింగమయ్య స్వామి దేవస్థానం వెలసింది. ఈ దేవస్థానంలో దాదాపు వందల సంవత్సరాల క్రితం లింగమయ్య స్వామి స్వయంభుగా వెలిశారని ప్రజల విశ్వాసం. ఈ స్వామిని కొలిచిన వారికి సకల పాపాలు తొలగిపోయి వారికి సుఖశాంతులతో జీవిస్తారని ప్రజలు విశ్వసిస్తారు.



ఈ దేవస్థానంలో ప్రతి ఆదివారం నంద్యాల జిల్లాతో పాటు కడప, కర్నూలు, అనంతపురం, ప్రకాశం జిల్లాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చి తమ ముక్కులు తీర్చుకుంటున్నారు. ఈ దేవస్థానంలో శుభ కార్యక్రమాలు చేసుకునే వారికి అన్ని సౌకర్యాలతో కళ్యాణ మండపం ఏర్పాటు చేశారు. అలాగే భక్తులకు స్నానాలు చేయడానికి లక్షలాది రూపాయలతో అన్ని అంగులతో



స్విమ్మింగ్ పూల్ నిర్మించారు. అలాగే మంచి ఫలాలనుచ్చే చెట్లు ఔషధ మొక్కల తోగార్డెన్ గా ఏర్పాటు చేశారు. నిరుపేదలు ఎవరైనా శు భకార్యాలు చేసుకునే సమయంలో అతి తక్కువ ఖర్చుతో శుభకార్యాలు చేసుకోవడానికి అన్ని సౌకర్యాలను నిర్వాహకులు కల్పించారు. తిప్పారెడ్డిపల్లి నుంచి దేవస్థానముకు వెళ్లే ప్రధాన



రహదారిలో రోడ్డుకు ఇరువైపున చెట్లను నాటించడంతో భక్తులను ప్రజలను ఆకట్టుకుంటున్నాయి. లింగమయ్య స్వామిని దర్శించుకున్న వారికి సకల పాపాలు తొలగిపోయి సుఖ సంతోషాలతో జీవిస్తున్నారని భక్తులు విశ్వసిస్తున్నారు. ఈ దేవస్థానం పర్యాటకంగా భక్తులకు కనువిందు చేస్తుంది.

## నంద్యాల త్యాగరాజస్వామి దేవస్థానం నందు ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు..!

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 02:
స్థానిక నంద్యాల పట్టణం స్టేట్ బ్యాంక్ కాలనీ లో వెలసిన శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత త్యాగరాజస్వామి దేవస్థానము నందు ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు రిటైర్డ్ డివిజనల్ పంచాయతీ ఆఫీసర్ ఊడుమాల్పురం మల్లుగాళ్ళ సుబ్బరాయుడు వారి ఆధ్వర్యంలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు అనంతరం కుంకుమార్చన తో ఆకు పూజ, అభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయాల్లో రామ నామం, జై హనుమాన్, జై భజరంగ్ బలి అంటు నామస్మరణలతో మారుమ్రోగిందన్నారు. హనుమాన్ జయంతి అంటే హనుమాన్ హిందూ పురాణాల ప్రకారం, ప్రతి యేటా చైత్ర మాసంలో శుద్ధ పౌర్ణమి రోజున హనుమాన్ జయంతి జరుపుకుంటారు. చైత్ర మాసంలో శుద్ధ పౌర్ణమి రోజున హనుమంతుడు జన్మించాడని అందుకే ఈ రోజున హనుమాన్ జయంతి జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం. కనుక ఈరోజున వామనవతారమైన హనుమంతుడికి ఎంతో ఇష్టమైన



వడపప్పు, ఆరటిపళ్ళు వంటివి నైవేద్యంగా సమర్పించి స్వామిని పూజించాలి. అంతే కాకుండా ఆంజనేయ స్వామికి ప్రీతికరమైన ఎర్రసింధూరం, ఆకుపూజలు చేయడం ద్వారా కూడా భూత ప్రేత పిశాచాలా దృష్టి మనపై పడకుండా స్వామి రక్షిస్తాడని తెలిపారు. అంతే కాకుండా హనుమాన్ జయంతి సందర్భంగా సాక్ష్మత్తు హనుమతుడికి గురుపూజ్యులైన శ్రీ రామచంద్రమూర్తిని ఆరాధించడం వల్ల సకల శుభాలు కలుగుతాయని పురాణ ఇతిహాసాల్లో కూడా ఉందని తెలిపారు. హనుమాన్ జయంతి రోజున భగవంతుడిని కొలిచే సమయంలో ముందుగా హనుమంతుడి గురువైన శ్రీరామ చంద్రమూర్తిని శ్రీ రామ రామ రామేతి, రమే రామే మనోరమే సహస్ర నామ తత్తుల్యం రామనామ వరాణన్నే అంటూ రాముడిని ప్రార్థించిన అనంతరం, హనుమంతుడి మంత్రం, మనోజపం మనోజపం మారుతతుల్య వేగం జితేంద్రియం బుద్ధిమతాం వరిష్టం వాతాత్మజం వానర యుద్ధ ముఖ్యం శ్రీరామ ధూతం శిరసా నమామి అన్న మంత్రాన్ని జాపిస్తూ స్వామిని ఆరాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యం.సుబ్రహ్మణ్యం ఏఈ, రామ మద్దయ్య, శీనయ్య, బాంబే వెంకటేశ్వర్లు, శేఖర్, చిందుకూరు శ్రీనివాసులు, తిరుపతయ్య, సీనియర్ జర్నలిస్ట్ గుంతనాల నాగమణి, జర్నలిస్ట్ పరదేశి సుబ్బయ్య, నాయీబ్రాహ్మణ బందువులు, మిత్రులు, ప్రజలు అత్యంత భక్తి శ్రద్దలతో పాల్గొనడం జరిగింది.

## కౌంటింగ్ కేంద్రాల్లో పెండింగ్ లో ఉన్న ఏర్పాట్లను వెంటనే పూర్తి చేసుకోండి.

### -జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్ 02:
ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో పెండింగ్లో ఉన్న అర కొర పనులన్నింటినీ వెంటనే పూర్తి చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆర్జీఎం కాలేజీలోని కమాండ్ కంట్రోల్ రూమ్, ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలించి కౌంటింగ్ ఏర్పాట్లపై అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో



సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ కౌంటింగ్ సెంటర్లలో ఎన్నికల కమిషన్ సూచించిన మేరకు పెండింగ్లో ఉన్న ఏర్పాట్లను వెంటనే పూర్తి చేసుకొని సిబ్బంది మొత్తం అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. 4వ తేదీ ఉదయం 5 గంటలకంతా సిబ్బంది మొత్తం కౌంటింగ్ కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రాల్లో రౌండ్ల వారీగా అభ్యర్థులకు వచ్చిన ఓట్ల లెక్కింపు ఫలితాలను వెంటనే కమ్యూనికేషన్ సెంటర్ కు చేరవేయాలన్నారు. సాధ్యమైనంతవరకు తగ్గించి అవసరమున్నవారికే కౌంటింగ్ ఏజెంట్ పాసులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని రిటర్నింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో ఏజెంట్లు అవాంతరాలు సృష్టించినా, ఇబ్బందులు కలిగించినా ఎలాంటి మొహమాటాలకు పోకుండా నిర్దాక్షిణ్యంగా వ్యవహరించి, అలాంటి వారిని బయటకు పంపించాలన్నారు. సాయంత్రం 5 గంటలలోగా ఈవీఎం, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.
ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్, నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి టి. రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి ఎ. పద్మజ, ఆళ్లగడ్డ, డోన్, బనగానపల్లి, నందికొట్కూరు అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు మల్లికార్జున్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, కామేశ్వరరావు, యం.దాసు తదితరులు పాల్గొన్నారు.

## సమాజాన్ని జాగృతం చేయటంలో జర్నలిస్ట్ “ఆర్.ఎన్” కృషి మరువలేనిది

### -సంస్మరణ సభ లో బి.సి. సంక్షేమ సంఘ అధ్యక్షులు కేసన.

ఆంధ్ర ప్రగతి తెనాలి జూన్ 2:
ఒక జర్నలిస్టుగా..సమాజంలోని బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వం ద్వారా వారి అభ్యున్నతి కోసం... ప్రజాప్రతినిధులకు, అలాగే అధికారులకు పలు సూచనలు ఇచ్చి వారి అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి గోపాల్ కృష్ణ అని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశవ శంకర్రావు అన్నారు. ఆదివారం కొత్తపేటలో ఎన్జీవో హాల్లో దివంగత ఆర్.ఎన్ గోపాలకృష్ణ సంతాప సభ నిర్వహించి నివాళులు అర్పించారు. ప్రముఖ సీనియర్ పాత్రికేయులు దివంగత ఆర్.ఎన్ గోపాలకృష్ణ




సంతాప సభ స్థానిక ఎన్జీవో హెూంలో జరిగింది. ఈ సభకు బీసీ సంక్షేమ సంఘం తెనాలి నియోజకవర్గం అధ్యక్షులు జొన్నాదుల వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. తొలుత జర్నలిస్ట్ ఆర్ ఎన్ గోపాలకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కేశన శంకర్రావు మాట్లాడుతూ సమాజాన్ని జాగృతి చేసే అంశాల్లోనూ, పేద ప్రజలకు, ప్రభుత్వ సేవలు అందించే దానిలో ఒక జర్నలిస్టుగా, పత్రికా రంగంలో ఆయన చేసిన విశ్లేషణలు మరువలేనివని అన్నారు. అంతేకాకుండా తన ద్వారా ఎంతోమందిని జర్నలిజంలోకి తీసుకువచ్చి పాత్రికేయ రంగంలో వారికి ఉపాధి కల్పించిన వ్యక్తి గోపాలకృష్ణని నివాళి అర్పించారు. అంతేకాకుండా సామాన్య కుటుంబంలో జన్మించి భాషా ప్రవీణ పట్టభద్రుడై, ఉపాధ్యాయ వృత్తిలో రాణించారని, ఉద్యోగానంతరం అర్చక వృత్తిలో కొనసాగుతూ అర్చకుల సమస్యలపై అనేక పోరాటాలు చేసిన వ్యక్తి గోపాల్ కృష్ణ అని నివాళిలో పేర్కొన్నారు..ఇదే కార్యక్రమానికి సీనియర్ పాత్రికేయులు నిమ్మరాజు చలపతిరావు కూడా హాజరై గోపాల్ కృష్ణకు నివాళులర్పించారు. జర్నలిస్టు వృత్తిలో ఆయన చేసిన సేవలను ప్రస్తుతించారు..ఇంకా ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ఓట్ల లెక్కింపు పర్యవేక్షణపై పరిశీలకులు

### -జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. కె శ్రీనివాసులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్ 02:
సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఈనెల 4న నిర్వహించే ఈవీఎం, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు పర్యవేక్షణ నిమిత్తం భారత ఎన్నికల సంఘం సీనియర్ అధికారులను పరిశీలకులుగా నియమించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 134 –



ఆళ్లగడ్డ అసెంబ్లీ నియోజకవర్గానికి అన్నవి దినేష్ కుమార్, 135 – శ్రీశైలం అసెంబ్లీ నియోజకవర్గానికి భగవత్ కిషోర్ మిశ్రా, 136 – నందికొట్కూర్(SC) అసెంబ్లీ నియోజకవర్గానికి అభిజిత్ ముఖర్జీ, 139 – నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గానికి రాహుల్ సింగ్, 140 – బనగానపల్లె అసెంబ్లీ నియోజకవర్గానికి డా. వేద్ ప్రకాష్ మిశ్రా, 141 – డోన్ అసెంబ్లీ నియోజకవర్గానికి అమిత్ కుమార్ లను పరిశీలకులుగా ఎన్నికల కమీషన్ నియమించిందన్నారు.సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు సిబ్బందికి సంబంధించి రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియ, కౌంటింగ్ సిబ్బంది శిక్షణ, ఈవీఎం, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు నిర్వహణ తదితర అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించి సూచనలు జారీ చేయనున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.